ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
terms and conditions apply

శుక్రవారం 08-05-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 327 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## దూసుకొస్తున్న ద్రోణి

### తెలంగాణకు భారీ వర్ష సూచన!




న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): ఎండలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. కర్ణాటక నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా ఒక ద్రోణి ఏర్పడిందని, దీని ప్రభావంతో రానున్న 3 రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా తెలంగాణలోని జోగులాంబ గద్వాల, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

## తమిళనాడు సీఎంగా తలపతి విజయ్

### ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్!




న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్న టీవీకే అధినేత విజయ్, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. లోక్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌తో జరిగిన భేటీ అనంతరం ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే, అందుకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. భేటీ సందర్భంగా గవర్నర్ కొన్ని కీలక సందేహాలను లేవనెత్తారు. మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా ఉన్న 113 మంది ఎమ్మెల్యేలతో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని గవర్నర్ ప్రశ్నించారు.

## కరీంనగర్‌లో ఉద్రిక్తత

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారు ధ్వంసం




న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): కరీంనగర్‌లో రాజకీయ యుద్ధం మొదలైంది. కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ శ్రేణులు ఆగ్రహంతో వీధుల్లోకి వచ్చాయి. పెద్ద ఎత్తున తరలివచ్చిన బీజేపీ కార్యకర్తలు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధికారిక క్యాంప్ ఆఫీస్ ముట్టడికి ప్రయత్నించారు.

## పరిపాలనలో మరింత సమర్థతే లక్ష్యం

### ఏపీ కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు




న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగే కలెక్టర్ల సదస్సు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా 'బిజినెస్ రిఫార్మర్' అవార్డును దక్కించుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, కలెక్టర్లు మరియు ఉన్నతాధికారులు ఘనంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని తాము ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో, పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను పెంచడం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రూ.9.74 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించిందని, దీనివల్ల కేంద్రం రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపివేసిందని మండిపడ్డారు. పారదర్శకత లేని పాలన వల్ల రాష్ట్రానికి చేకూరిన నష్టాన్ని వివరిస్తూ, సరిగ్గా పరిపాలించకపోతే ప్రజలు తిరస్కరిస్తారనే విషయం గత ఎన్నికల తీర్పుతో స్పష్టమైందని అధికారులకు గుర్తుచేశారు.

## భారత జీడీపీ 6.6% కే పరిమితం




న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): భారత ఆర్థిక వ్యవస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో అనుకున్న మేరకు వృద్ధిని సాధించలేదని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పీ గ్లోబల్ సంస్థ అంచనా వేసింది. సంస్థ తాజా నివేదిక ప్రకారం.. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27)లో భారత జీడీపీ వృద్ధి రేటు కొంత నెమ్మదించి 6.6 శాతానికి పరిమితం కానుందని పేర్కొంది. గతంలో ఈ వృద్ధి 7.1 శాతంగా ఉంటుందని అంచనా వేసినప్పటికీ, మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా ఈ అంచనాలను సవరించడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో మాత్రం వృద్ధి రేటు 7.6 శాతంగా నమోదయ్యే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. అయితే ఈ అంచనాల తగ్గింపుకు ప్రధానంగా అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కారణమని ఎస్అండ్‌పీ విశ్లేషించింది.

# ఇక బడిలోనే ఇంటర్ చదువు

### ప్లస్ 2 అడ్మిషన్లకు కసరత్తు ప్రారంభం




- 100 స్కూల్స్‌లో పైలెట్
- 11వ తరగతికి కొత్త అడ్మిషన్లు
- స్కూల్ నుంచే ఇంటర్ బోధన
- ఇంటర్ షెడ్యూల్ వాయిదా
- ఒకే బోర్డు దిశగా అడుగులు
- జూనియర్ కాలేజీలకు బ్రేక్?
- ప్లస్ టూ అమలుపై కసరత్తు
- టీచర్ల సర్దుబాటుపై ఫోకస్
- కొత్త విద్యా విధానానికి శ్రీకారం
- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): ఈ అకడమిక్ ఇయర్ (2026-27) నుంచే ప్లస్ టూ విద్యాబోధన అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ పద్ధతిన100 ప్రభుత్వ స్కూల్స్ ను ఎంపిక చేసి11వ తరగతి అడ్మిషన్లు తీసుకుని, విద్యాబోధన చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అందుకోసం కావాల్సిన విధివిధానాలను తయారు చేయాలని విద్యాశాఖ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు సమాచారం. అందుకే ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్మిషన్ల షెడ్యూలును అధికారులు వాయిదా వేసినట్లు తెలుస్తున్నది.

#### టెన్త్ పాసైన స్టూడెంట్స్‌కు అదే స్కూల్‌లో 11వ తరగతి

ఈసారి పదో తరగతి పాసైన స్టూడెంట్స్ జూనియర్ కాలేజీలకు వెళ్లకుండా, అదే స్కూల్స్ లో 11వ తరగతి బోధించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 100 స్కూల్స్ ను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. దీనితో టీచింగ్ స్టాఫ్ అందుబాటులో ఉన్న స్కూల్స్ ను ఎంపిక చేసే పనిలో అధికారులు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం మెజార్టీ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు పనిచేస్తున్నాయి. అక్కడ టీచింగ్ స్టాఫ్ ను డిప్యూటేషన్ పద్ధతిన 11వ తరగతి బోధించే స్కూల్స్ కు డిప్యూటేషన్ పద్ధతిన సర్దుబాటు చేయడమా?లేకపోతే అదనపు స్టాఫ్ ఉన్న కాలేజీల నుంచి తాత్కాలికంగా కేటాయించడమా?అనే కోణంలో అధికారులు అన్వేషణ చేస్తున్నట్లు తెలిసింది.

#### లోటుపాట్లు తెలుసుకునేందుకే పైలెట్ ప్రాజెక్టు

జాతీయ విద్యావిధానం అనుగుణంగా రాష్ట్రంలో సైతం ప్లస్ టూ విద్యను అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అందుకోసం ఇంటర్ బోర్డు ప్రమేయం లేకుండా 12వ తరగతి వరకు ఒకే బోర్డు కింద విద్యాబోధన ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ప్లస్ టూ ను అమలు చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది.

మిగతాది 2 లో..

## రష్యా అంతరిక్షంలో రహస్య ప్రయోగాలు?

### అమెరికా బెంబేలు!




## తృణమూల్ కాంగ్రెస్ లో ఫిరాయింపులు!



## రష్యా అంతరిక్షంలో రహస్య ప్రయోగాలు? అమెరికా బెంబేలు!



న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): అంతరిక్షంలో రష్యా చేపట్టిన రహస్య ప్రయోగాలు ఇప్పుడు అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తున్నాయి. గత ఏప్రిల్ 28న భూమికి సుమారు 585 కిలోమీటర్ల ఎత్తులో, రష్యాకు చెందిన కాస్మోస్ 2581, కాస్మోస్ 2583 ఉపగ్రహాలు అత్యంత సమీపానికి చేరుకుని రహస్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడైంది. ఈ రెండు ఉపగ్రహాల మధ్య దూరం కేవలం 10 అడుగులు మాత్రమే ఉండటం ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలను విస్మయానికి గురిచేసింది. సాధారణంగా అంతరిక్షంలో ఇంతటి సమీప దూరానికి ఉపగ్రహాలు వస్తే అవి ఢీకొనే ప్రమాదం ఉంటుంది, కానీ రష్యా ఉపగ్రహాలు దాదాపు సున్నా సాపేక్ష వేగంతో ఒకదానికొకటి అతి దగ్గరగా ఉండి కూడా ఢీకొట్టకుండా ఉన్నాయి. అయితే దీనిని ముందుగా ప్రమాదం అని భావించిన అంతరిక్ష పరోశోధకులు.. అనంతరం ఇదొక ప్రయోగం అని తేల్చారు.

ఈ విన్యాసాల వెనుక రష్యా యొక్క అధునాతన సాంకేతిక వ్యూహాలు, అంతుచిక్కని రహస్య ప్రయోగాలు ఉన్నాయని నాసా నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా కాస్మోస్ 2583 ఉపగ్రహం అనేక సూక్ష్మ మాన్యువర్లను విజయవంతంగా నిర్వహించి, అవతలి ఉపగ్రహానికి అత్యంత చేరువగా ఉండేలా తన స్థితిని నియంత్రించుకుంది. అమెరికాకు చెందిన స్పేస్ ట్రాకింగ్ సంస్థలు మొదట దీనిని ప్రమాదం అయి ఉండవచ్చని భావించినప్పటికీ.. తర్వాత ఇది రష్యా ఉద్దేశపూర్వకంగా నిర్వహించిన ప్రయోగం అని గుర్తించాయి. రష్యాకు గతంలో కూడా ఇలాంటి 'ప్రాక్సిమిటీ ఆపరేషన్స్' నిర్వహించిన చరిత్ర ఉంది. ఈ రహస్య పరీక్షల ఉద్దేశ్యంపై అంతర్జాతీయ రక్షణ నిపుణుల మధ్య తీవ్ర చర్చ జరుగుతోంది.

రష్యా ఈ ప్రయోగాల ద్వారా ఇన్-ఆర్బిట్ ఇన్‌స్పెక్షన్, డాకింగ్, రెండెజ్వస్ సామర్థ్యాలను పరీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంకా ప్రమాదకరమైన కోణంలో ఆలోచిస్తే, శత్రు దేశాల ఉపగ్రహాలను పట్టుకోవడం లేదా వాటిని నిర్వీర్యం చేసే యాంటీ-సాటిలైట్ సాంకేతికతను రష్యా బలోపేతం చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. అమెరికా, చైనా వంటి దేశాలకు పోటీగా అంతరిక్షంలో రష్యా తన పట్టును నిరూపించుకోవడానికి ప్రయోగాలు ముమ్మరం చేస్తునట్టు తెలుస్తోంది.

## కరీంనగర్‌లో ఉద్రిక్తత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారు ధ్వంసం

మొదటి పేజీ తరువాయి



ఈ క్రమంలో అక్కడే ప్రెస్ మీట్ నిర్వహించడానికి వచ్చిన బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో కౌశిక్ రెడ్డి కారు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రభుత్వ క్యాంపు ఆఫీసు ఫర్నిచర్ ధ్వంసం చేశారు

బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్ వద్దకు భారీగా చేరుకున్న కార్యకర్తలను అడ్డుకోవడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు బీజేపీ శ్రేణులపై లాఠీచార్జ్ చేసి వారిని చెదరగొట్టారు. ఈ తోపులాటలో పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్ వద్ద భారీగా పోలీస్ బలగాలను మోహరించారు. కరీంనగర్ పట్టణంలో అదనపు సిబ్బందితో నిఘా పెంచారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు, దానికి నిరసనగా బీజేపీ శ్రేణులు చేసిన దాడితో జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గంగుల ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టేందుకు పాడి కౌశిక్ రెడ్డి రాగా.. బీజేపీ శ్రేణులు ఆ కార్యాలయంపై దాడి చేశారు. లోపల కౌశిక్ రెడ్డి మీడియా సమావేశం కొనసాగుతుండగానే.. బీజేపీ కార్యకర్తలు కార్యాలయంపై దాడిచేశారు. బీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

"బండి సంజయ్ కు డ్రగ్స్ అలవాటు ఉంది"


కరీంనగర్లో హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ లో కేంద్రమంత్రి బండి సంజయ్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తంబాకులో డ్రగ్స్ కలిపి తినడం వల్లే బండి సంజయ్ కు బట్టతల వచ్చిందని దుయ్యబట్టారు. నోటికొచ్చినట్లు మాట్లాడటం తమకు కూడా చేతనవుతుందని, బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. గతంలో ఆయన తన భార్య పుస్తెల్ని అమ్మి ఎన్నికల్లో పోటీ చేసినట్లు చెప్పారన్నారు. ఎన్నికల్లో బండిసంజయ్ పంచినద అవినీతి డబ్బా లేక రేవంత్ పంపిన డబ్బా అని ప్రశ్నించారు. కేటీఆర్ పై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, ఏ అంశం మీదనైనా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని కౌశిక్ రెడ్డి తెలిపారు. డ్రగ్స్ టెస్టుకు కేటీఆర్ ను తాను తీసుకొస్తానని, ఇందుకు బండి సంజయ్ కూడా సిద్ధం కావాలని సవాల్ చేశారు. బండి సంజయ్ కు డ్రగ్స్ అలవాటు ఉందని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహంతో దాడులకు పాల్పడ్డారు.

# దూసుకొస్తున్న ద్రోణి..

## తెలంగాణకు భారీ వర్ష సూచన!

న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): ఎండలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. కర్ణాటక నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా ఒక ద్రోణి ఏర్పడిందని, దీని ప్రభావంతో రానున్న 3 రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా తెలంగాణలోని జోగులాంబ గద్వాల, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, కోస్తా తీర ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురవవచ్చని వాతావరణ కేంద్రం పేర్కొంది. అదేవిధంగా రాయలసీమలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైతులు తమ పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.




## తమిళనాడు సీఎంగా తలపతి విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్!



న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్న టీవీకే అధినేత విజయ్, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. లోక్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌తో జరిగిన భేటీ అనంతరం ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే, అందుకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. భేటీ సందర్భంగా గవర్నర్ కొన్ని కీలక సందేహాలను లేవనెత్తారు. మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా ఉన్న 113 మంది ఎమ్మెల్యేలతో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని గవర్నర్ ప్రశ్నించారు. ప్రభుత్వానికి మరేదైనా పార్టీ మద్దతు ఇస్తుందా? మరియు ఈ 113 మందితో స్థిరమైన ప్రభుత్వాన్ని నడపడం సాధ్యమేనా? అని అడిగారు. సీఎం పదవి చేపట్టిన తర్వాత అసెంబ్లీలో మెజారిటీ నిరూపించుకోగలనని ఏ ప్రాతిపదికన నమ్ముతున్నారని గవర్నర్ ప్రశ్నించారు.

దీనికి సమాధానంగా, తమకు తగినంత సంఖ్యా బలం ఉందని, అవసరమైన మద్దతును ఇప్పటికే కూడగట్టుకున్నామని విజయ్ వివరించారు. విజయ్ ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందిన గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తూ అనుమతిని మంజూరు చేశారు.

## తృణమూల్ కాంగ్రెస్ లో ఫిరాయింపులు!

న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలో మరో ప్రకంపన మొదలైంది. మే 7న పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ అధ్యక్షతన జరిగిన మొదటి కీలక సమావేశానికి సుమారు 10 మంది ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం ఇప్పుడు బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఎన్నికల్లో టీఎంసీ కేవలం 80 స్థానాలకే పరిమితం కావడంతో, పార్టీ బలహీనపడిందన్న సంకేతాల మధ్య ఈ ఎమ్మెల్యేల మిస్సింగ్ ఫిరాయింపుల ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తోంది. ముఖ్యంగా బీజేపీ భారీ విజయం సాధించిన నేపథ్యంలో, అసంతృప్త ఎమ్మెల్యేలు పార్టీ మారుతారనే చర్చ జోరుగా సాగుతోంది. అయితే, ఈ ప్రచారాన్ని టీఎంసీ అధిష్టానం తీవ్రంగా ఖండించింది. గైర్హాజరైన ఎమ్మెల్యేలందరూ ముందస్తు అనుమతి తీసుకున్నారని వివరణ ఇచ్చింది. ముఖ్యంగా ఉత్తర బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల తదనంతర హింస చోటుచేసుకోవడంతో, ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే కొంతమంది నేతలు సమావేశానికి రాలేకపోయారని పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. కేవలం 70 మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరైనప్పటికీ, పార్టీ ఐక్యంగానే ఉందని మమతా బెనర్జీ కేడర్‌లో భరోసా నింపే ప్రయత్నం చేశారు.

## పరిపాలనలో మరింత సమర్థతే లక్ష్యం

### ఏపీ కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు




న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగే కలెక్టర్ల సదస్సు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా 'బిజినెస్ రిఫార్మర్' అవార్డును దక్కించుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, కలెక్టర్లు మరియు ఉన్నతాధికారులు ఘనంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని తాము ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో, పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను పెంచడం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రూ.9.74 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించిందని, దీనివల్ల కేంద్రం రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపివేసిందని మండిపడ్డారు. పారదర్శకత లేని పాలన వల్ల రాష్ట్రానికి చేకూరిన నష్టాన్ని వివరిస్తూ, సరిగ్గా పరిపాలించకపోతే ప్రజలు తిరస్కరిస్తారనే విషయం గత ఎన్నికల తీర్పుతో స్పష్టమైందని అధికారులకు గుర్తుచేశారు.

ప్రభుత్వ పనితీరుకు ప్రజల సంతృప్తే అసలైన కొలమానమని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అధికారులు అందించే ప్రతి సేవలోనూ సామాన్యుడికి మేలు జరగాలని, అప్పుడే ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు తాను, పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నామని, అందుకు కలెక్టర్లు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ప్రజా అవసరాలే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత కావాలని ఆయన నొక్కి చెప్పారు. ఈ సదస్సులో భాగంగా పది కీలక సూత్రాలు, జిల్లాల వారీగా జీఎస్డీపీ వృద్ధి రేటు, కేంద్ర పథకాల అమలుపై సుదీర్ఘంగా సమీక్ష జరగనుంది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, కంపెనీల ఏర్పాటు (గ్రౌండింగ్), పెండింగ్‌లో ఉన్న దస్త్రాల (ఫైల్స్) క్లియరెన్స్‌పై ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనున్నారు. అలాగే.. మంత్రుల బృందం ఇటీవల సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేసిన ఉత్తమ పాలనా పద్ధతులను కూడా ఈ సమావేశంలో వివరించనున్నారు.

## భారత జీడీపీ 6.6% కే పరిమితం

మొదటి పేజీ తరువాయి




దెబ్బ తీయనున్న పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలు

పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల వల్ల గ్లోబల్ సప్లై చైన్ దెబ్బతినడం, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం వల్ల దేశంలో ద్రవ్యోల్బణం పెరిగే ముప్పు ఉందని అంచనా వేస్తోంది. అలాగ దిగుమతుల భారం పెరిగి కరెంట్ అకౌంట్ లోటుపై ప్రభావం పడటం వంటి అంశాలు వృద్ధిని మందగించేలా చేస్తున్నాయి. భారత్ నిర్దేశించుకున్న 'వికసిత్ భారత్ - 2047' లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏటా స్థిరంగా 8 శాతం కంటే ఎక్కువ వృద్ధి సాధించాలని 'ఇండియా ఫార్వర్డ్' పేరుతో విడుదల చేసిన ఈ జాయింట్ రిపోర్ట్ స్పష్టం చేసింది. ఇందుకోసం ఎనర్జీ సెక్యూరిటీ, ఫుడ్ సెక్యూరిటీ, ఎనర్జీ స్టోరేజ్ పాలసీ వంటి రంగాల్లో తక్షణ సంస్కరణలు అవసరమని సూచించింది.

భారీగా పెరగనున్న ద్రవ్యోల్బణం

అయితే మూడీస్ మాత్రం ఈ ఒడిదుడుకులు తాత్కాలికమేనని భారత్ వద్ద ఉన్న భారీ విదేశీ మారక నిల్వల సహాయంతో వీటన్నిటిని తేలిగ్గానే ఎదుర్కోగలుగుతుందని అంచనా వేసింది. మరోవైపు మిడిల్ ఈస్ట్ దేశాల ఉద్రిక్తతల వల్ల భారత జీడీపీ 6.3% కే పరిమితం కావొచ్చని ఏడీబీ అంచనా వేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం గణనీయంగా 2.4 శాతం మేర పెరిగి 6.9 శాతానికి చేరుకోవచ్చని పేర్కొంది.

## ఇక బడిలోనే ఇంటర్ చదువు ప్లస్ 2 అడ్మిషన్లకు కసరత్తు ప్రారంభం




న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): ఈ అకడమిక్ ఇయర్ (2026-27) నుంచే ప్లస్ టూ విద్యాబోధన అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ పద్ధతిన100 ప్రభుత్వ స్కూల్స్ ను ఎంపిక చేసి11వ తరగతి అడ్మిషన్లు తీసుకుని, విద్యాబోధన చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అందుకోసం కావాల్సిన విధివిధానాలను తయారు చేయాలని విద్యాశాఖ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు సమాచారం. అందుకే ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్మిషన్ల షెడ్యూలును అధికారులు వాయిదా వేసినట్లు తెలుస్తున్నది.

టెన్త్ పాసైన స్టూడెంట్స్‌కు అదే స్కూల్‌లో 11వ తరగతి

ఈసారి పదో తరగతి పాసైన స్టూడెంట్స్ జూనియర్ కాలేజీలకు వెళ్లకుండా, అదే స్కూల్స్ లో 11వ తరగతి బోధించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 100 స్కూల్స్ ను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. దీనితో టీచింగ్ స్టాఫ్ అందుబాటులో ఉన్న స్కూల్స్ ను ఎంపిక చేసే పనిలో అధికారులు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం మెజార్టీ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు పనిచేస్తున్నాయి. అక్కడ టీచింగ్ స్టాఫ్ ను డిప్యూటేషన్ పద్ధతిన 11వ తరగతి బోధించే స్కూల్స్ కు డిప్యూటేషన్ పద్ధతిన సర్దుబాటు చేయడమా?లేకపోతే అదనపు స్టాఫ్ ఉన్న కాలేజీల నుంచి తాత్కాలికంగా కేటాయించడమా?అనే కోణంలో అధికారులు అన్వేషణ చేస్తున్నట్లు తెలిసింది.

లోటుపాట్లు తెలుసుకునేందుకే పైలెట్ ప్రాజెక్టు

జాతీయ విద్యావిధానం అనుగుణంగా రాష్ట్రంలో సైతం ప్లస్ టూ విద్యను అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అందుకోసం ఇంటర్ బోర్డు ప్రమేయం లేకుండా 12వ తరగతి వరకు ఒకే బోర్డు కింద విద్యాబోధన ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ప్లస్ టూ ను అమలు చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకని పైలెట్ పద్ధతిన ఈ సారి ఎంపిక చేసిన వంద స్కూల్స్ లో ముందుగా 11వ తరగతి బోధించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. దీనితో క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలపై ఓ అవగాహన వస్తుంది. ఆ తరువాత దశల వారిగా రాష్ట్ర వ్యాప్తంగా ప్లస్ టూ ఎడుకేషన్ సిస్టమ్ ను అమలు చేయచ్చని ఆలోచనలో సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.


ఇంటర్ బోర్డు పరిధిలోనే పరీక్షలా.. కొత్త బోర్డా?

పైలెట్ పద్ధతిన ఎంపిక చేసిన స్కూల్స్ లో 11వ తరగతి కోసం అడ్మిషన్లు తీసుకుని, అక్కడే క్లాస్ లు నిర్వహిస్తారు. అయితే అన్ని కోర్సులు కాకుండా ఎంపిక చేసిన రెండుమూడు కోర్సుల్లో మాత్రమే అడ్మిషన్లు ఇవ్వాలని భావిస్తున్నారు. దీనితో ఆ స్కూల్స్ లో ప్లస్ టూ బోధనకు శ్రీకారం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే పరీక్షలు మాత్రం ఇంటర్ బోర్డు పరిధిలో నిర్వహించడమా?లేకపోతే కొత్తగా మరో బోర్డు చేయడమా?అలా కాకుండా ఆ వంద స్కూల్స్ ను ఎస్ఎస్సీ పరిధిలోకి తీసుకురావడమా?అనే కోణంలో అధికారులు చర్చలు జరుపుతున్నారు. అయితే ఈ ప్రక్రియలో ఎదురయ్యే న్యాయ పరమైన సమస్యలను సైతం అంచనా వేస్తున్నట్లు తెలిసింది.

అందుకే ఇంటర్ షెడ్యూలు వాయిదా!

ఈ ఏడాది నుంచి ప్లస్ టూ ను అమలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు తెలిసింది. ఒకసారి అడ్మిషన్ల ప్రక్రియ మొదలైతే టెన్త్ పాస్ అయిన స్టూడెంట్స్ జూనియర్ కాలేజీల్లో జాయిన్ అయ్యేందుకు వెళ్లిపోతారు. దీనితో ఎంపిక చేసిన స్కూల్స్ లో ప్లస్ టూ సిస్టమ్ అమలు చేయడం కష్టం. అందుకే అడ్మిషన్ షెడ్యూలును వాయిదా వేసినట్లు ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి వెల్లడించారు.

## విద్యార్థులకు బిగ్ అలర్ట్ టీజీఈఏపీసెట్-2026 షెడ్యూల్ విడుదల



Web : www.eapcet.tgche.ac.in

TG EAPCET-2026
JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD
(Established by Govt. Act No. 30 of 2008)
Kukatpally, Hyderabad – 500 085, Telangana, India

Dr. K. Vijaya Kumar Reddy
M.Tech., Ph.D.
Sr. Professor of Mechanical Engineering & Rector
CONVENER, TG EAPCET-2026

Dt. 07-05-2026

PRESS NOTE

An appeal to print and electronic media friends to give wide publicity on important instructions to the candidates appearing for Engineering (TG EAPCET-2026) examination. Further, it is requested your good offices to extend moral support to the candidates and their parents to boost their confidence level and to conduct the examination in a fair and orderly manner.

The TG EAPCET-2026 examination Engineering stream schedule is given below:

| Sl. No. | Date & Session | Session timings | No. of candidates registered | No. of test centres |
| --- | --- | --- | --- | --- |
| 01 | 09-05-2026 (FN) | 09:00 AM to 12:00 Noon | 34823 | 125 |
| 02 | 09-05-2026 (AN) | 03:00 PM to 06:00 PM | 34808 | |
| 03 | 10-05-2026 (FN) | 09:00 AM to 12:00 Noon | 35092 | |
| 04 | 10-05-2026 (AN) | 03:00 PM to 06:00 PM | 35518 | |
| 05 | 11-05-2026 (FN) | 09:00 AM to 12:00 Noon | 35230 | |
| 06 | 11-05-2026 (AN) | 03:00 PM to 06:00 PM | 35295 | |
| TOTAL | | | 210766 | |

IMPORTANT INSTRUCTIONS TO THE CANDIDATE

1) The Candidate is advised to visit the test centre well in advance to get acquaintance with the location of the Test Centre and follow the instructions meticulously mentioned in the hall ticket.
2) Candidates appearing for TG EAPCET-2026 examination have to strictly adhere to the stream (E/A&P), date of examination, session and test centre as mentioned in the hall ticket.

Page 1 of 2

న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ' టీజీఈఏపీసెట్-2026' పరీక్షల నిర్వహణకు జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మే 9 నుంచి మే 11 వరకు మూడు రోజుల పాటు ఈ పరీక్షలు జరగనున్నాయని కన్వీనర్ డాక్టర్ కె.విజయ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ ఏడాది ఇంజనీరింగ్ స్ట్రీమ్ కోసం మొత్తం 2,10,766 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 125 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

పరీక్షా సమయాలు ఇవే..

ఈ పరీక్షలు ప్రతిరోజూ రెండు సెషన్లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 3 గంటల నుంచి సాయంత్రి 6 గంటల వరకు జరుగుతాయి. పరీక్ష ప్రారంభ సమయానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా హాల్‌లోకి అనుమతించబోమని కన్వీనర్ స్పష్టం చేశారు. అభ్యర్థులను ఉదయం సెషన్‌కు 7.30 నుంచి మధ్యాహ్నం సెషన్‌కు 1.30 నుంచి పరీక్షా కేంద్రం లోపలికి అనుమతిస్తామని.. పరీక్ష పూర్తయ్యే వరకు ఎవరినీ బయటకు పంపబోమని వెల్లడించారు.

అభ్యర్థులు వెంట తెచ్చుకోవాల్సినవి..

అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి వచ్చేటప్పుడు తమ హాల్ టికెట్‌తో పాటు కనీసం ఓ ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు, నలుపు లేదా నీలం రంగు బాల్ పాయింట్ పెన్ను వెంట తెచ్చుకోవాలి. పరీక్షా హాల్‌లోకి సెల్ ఫోన్లు, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తీసుకురావడం నిషేధం. పరీక్ష ముగిసిన వెంటనే అభ్యర్థులు సాధించిన మార్కులు కంప్యూటర్ స్క్రీన్‌పై కనిపిస్తాయి. అయితే, తుది కీ ఆధారంగా మార్కులను నార్మలైజ్ చేసిన తర్వాతే ర్యాంకులను కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు.

## రవాణా పత్రాలు పక్కాగా ఉండాలి: ధాన్యం లారీలపై అధికారులు ఫోకస్

న్యూస్ డెస్క్, 07 మే (ఇది కద నిజం): తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగుతున్న నేపథ్యంలో అవసరమైన లారీలు, ట్రాక్టర్లు అందుబాటులో ఉంచాలని రవాణా శాఖ కమిషనర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములు, రైస్ మిల్లులకు ధాన్యం తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ధాన్యం తరలింపు విషయంలో జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసుకోవాలని, అవసరాలకు అనుగుణంగా వెంటనే వాహనాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ధాన్యం తరలించే రవాణా వాహనాలన్నింటికీ చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ఆర్సీ, ఫిట్‌నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్, పీయూసీ, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని పేర్కొన్నారు.

రాష్ట్రంలో పెద్దఎత్తున ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నందున, రవాణా వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలతో సమన్వయంతో వ్యవహరించాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. రవాణా సమయంలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. రవాణా ఏర్పాట్లపై అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

# చింతల్‌మెట్‌లో భవన నిర్మాణ కార్మికుల అవగాహన సదస్సు



ఇది కద నిజం, రాజేంద్రనగర్: భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చింతల్ మెట్ లేబర్ అడ్డాలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు యొక్క విలువను తెలియజేయడానికి లేబర్ కార్డు నుంచి ఎలా లబ్ధి పొందాలని కార్మికులకు అవగాహన కార్యక్రమం ఈరోజు ఉదయం చింతల్ మెట్ లేబర్ అడ్డాలో జరిగింది ఈ సమావేశం ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండల ఆధ్వర్యంలో మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం సయ్యద్ కాజా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బి. వల్య అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మరియు శ్యాం కుమార్ జూనియర్ అసిస్టెంట్ శంషాబాద్ వారు హాజరై భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ కార్మికుడు 110 చెల్లించి భవన నిర్మాణ సంక్షేమ మండలిలో నమోదు చేసుకోవాలని చెప్పారు నమోదు చేసుకున్న కార్మికులకు ఐదు సంవత్సరాల వరకు ఈ కార్డు కాలపరిమితి ఉంటుందని ఈ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా కింద పది లక్షల అందించడం జరుగుతుందని అలాగే సహజ మరణం కింద రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని వసతి సహాయ మరియు వివాహ కానుక కింద 30000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు కార్డు ఉన్న ప్రతి కార్మికుడు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మీసేవ ద్వారా రెన్యువల్ చేసుకోవాలని చెప్పడం జరిగింది లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లోకి డబ్బులు రావడం జరుగుతుంది కాబట్టి మధ్యవర్తులు ఎవరిని ఆశ్రయించవద్దని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం సయ్యద్ కాజా మరియు ఏఐటీయూసీ నాయకులు అలీ భాయ్ మరియు సిపిఐ చింతల్ మెట్ శాఖ కార్యదర్శి ఎండి సాబీర్ భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ లో చేరిన పలువురు యువ నాయకులు



ఇది కద నిజం,హైదరాబాద్: తెలంగాణ అస్తిత్వం మరియు ఆత్మగౌరవ పరిరక్షణే ధ్యేయంగా కల్వకుంట్ల కవిత సమక్షంలో పలువురు కార్యకర్తలు తెలంగాణ రక్షణ సేన కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజల గొంతుకగా నిలిచిన కవిత నాయకత్వంలో పనిచేయడం తమకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కండువా కేవలం ఒక వస్త్రం కాదని, తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేసే ఒక గొప్ప బాధ్యత అని వారు పేర్కొన్నారు. సామాన్య కార్యకర్తలను సైతం ఆదరించే మట్టి వాసన తెలిసిన నాయకురాలు కవిత అని, ఆమె అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మళ్లీ సమరశంఖం పూరిస్తామని స్పష్టం చేశారు. కవిత నాయకత్వం తమకు కొండంత అండని, పార్టీ బలోపేతానికి నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.

# ఘనంగా అల్లూరి 102 వర్ధంతి వేడుకలు




అనకాపల్లి, (ఇది కద నిజం): విప్లవ వీరుడు అల్లూరి సీత రామరాజు 102వ వర్ధంతి వేడుకలు సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ, మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ వాదాన్ని గడగల్లాడించిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. .ఆనాటి బ్రిటిష్ వాళ్ళను గడగడలాడించి స్వాతంత్ర పోరాటంలో మృతి చెందిన అల్లూరి సీతారామరాజు నేటి యువతకు స్ఫూర్తి అని అల్లూరి బాటలో యువత అంతా ఐక్యమై విద్య, ఉపాధి, ఆరోగ్యం అందరి హక్కు అనే నినాదంతో ముందుండి పోరాడాలని నేటి పాలకులు అవలంబిస్తున్న విధానాల వలన రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాలరాసి కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని దీంతో బహుళ జాతి సంస్థలకు నేడు ప్రజల శ్రమను ప్రవేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని అల్లూరి స్ఫూర్తితో మన రాజ్యాంగాన్ని కార్మిక హక్కులను కాపాడుకోవడానికి మరో స్వతంత్ర పోరాటం కి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొర బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ, సిపిఐ పట్టణ కార్యదర్శి తాకాశి వెంకటేశ్వర్లు, నాయకులు మత్తుర్తి సూరిబాబు, నర్రాలశెట్టి సత్యనారాయణ, విత్తనాలపోతురాజు, సత్యనారాయణ, రామచంద్ర రావు పాల్గొన్నారు.

## వైభవంగా నారాపుర వెంకటేశ్వర స్వామి రథోత్సవం

కడపజిల్లా జమ్మలమడుగులో శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా...గురువారం రథోత్సవం వైభవంగా సాగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి భక్తులు హాజరై రథం లాగేందుకు పోటీపడ్డారు.

జమ్మలమడుగులో నారాపుర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గత నెల 30వ తేదిన ప్రారంభమై ఈనెల మే 10వ తేదీ వరకు జరగనున్నాయి.ఇందులో భాగంగానే రథోత్సవం సందర్భంగా ఈ రోజు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు దేవదేవుడైన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీనులైన రథం లాగే ప్రక్రియ ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడపజిల్లా టిడిపి అధ్యక్షులు భూపేష్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం రథం నారాపుర ఆలయం మీదుగా అశేష జన భక్తి సమూహంతో జమ్మలమడుగు పట్టణంలోని పురవీధులలోతేరురోడ్డు,తాడిపత్రి రోడ్డు,పెద్దపసుపులమోటు, సంజామలమోటు,పాత బస్టాండ్ మీదుగా ఆంజనేయస్వామి దేవాలయం వద్దకు రథయాత్ర సాగింది.మెయిన్ బజారు మీదుగా నారాపుర ఆలయం ఆవరణానికి రథం చేరుకుంటుందని టిటిడి అధికారులుతెలిపారు.పట్టణంలోని పలువురు భక్తులకు చల్లని పానియాలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు..

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో

# ప్రభుత్వ భూములకు రక్షణ కరువు

- గాజులరామారంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు





ఇది కద నిజం, కుత్బుల్లాపూర్: నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం సర్వే నెంబర్ 329/1, ఇబ్రహీం బస్తీ ప్రాంతంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. ఈ ప్రాంతంలోని సర్కారు స్థలాల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఇదే ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపిన రెవెన్యూ యంత్రాంగం, ఇప్పుడు కళ్లముందే నిర్మాణాలు జరుగుతున్నా మౌనం వహించడంపై స్థానిక ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ పర్యవేక్షణలో ఈ అక్రమ తతంగం సాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆస్తి అయిన ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఇబ్రహీం బస్తీలో జరుగుతున్న ఆక్రమణలపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయండి

- యువమోర్చా అత్తాపూర్-హైదర్గూడ డివిజన్ అధ్యక్షుడు సుల్గే మణికంఠ పిలుపు



ఇది కద నిజం,రాజేంద్రనగర్: ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని యువమోర్చా అత్తాపూర్-హైదర్గూడ డివిజన్ అధ్యక్షుడు సుల్గే మణికంఠ పిలుపునిచ్చారు. ఈ సభకు డివిజన్ నుండి 100కు పైగా బైక్‌లతో భారీ ర్యాలీగా తరలివెళ్లాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన తెలిపారు . ఈ సందర్భంగా సుల్గే మణికంఠ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు యువతకు ఎంతో స్ఫూర్తినిస్తున్నాయని, మోదీకి స్వాగతం పలికేందుకు యువత ఉత్సాహంగా ఎదురుచూస్తోందని పేర్కొన్నారు. "ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ విశ్వగురువుగా ఎదుగుతోందని, తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అత్తాపూర్-హైదర్గూడ డివిజన్ నుండి వందలాది మంది యువకులు బైక్ ర్యాలీగా పరేడ్ గ్రౌండ్‌కు తరలివెళ్లి, యువశక్తి సత్తా చాటాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని చారిత్రాత్మక విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు సుల్గే వెంకటేష్, పస్పుల సందీప్ ముదిరాజ్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అమర్ రెడ్డి, భూపాల్, అఖిల్, లఖన్, శివరాజ్, వంశీ తదితరులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

## ఈదురు గాలులకు రహదారిపై కూలిన చెట్టు

ఇది కద నిజం,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, మే 7: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో గురువారం వీచిన భారీ ఈదురు గాలుల ధాటికి బాన్సువాడ - పిట్లం ప్రధాన రహదారిపై రాంపూర్ గ్రామ సమీపంలో ఒక భారీ వృక్షం వేళ్లతో సహా పెకలించుకుపోయి నడిరోడ్డుపై కూలింది. దీనివల్ల ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన పిట్లం ఎస్సై ఆంజనేయులు, హుటాహుటిన తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్టును తొలగించేందుకు ఇతర సిబ్బంది వచ్చే వరకు వేచి చూడకుండా, ఎస్సై ఆంజనేయులు స్వయంగా తన సిబ్బందితో కలిసి శ్రమదానం చేశారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా చెట్టు కొమ్మలను తొలగించి, రహదారిని క్లియర్ చేయడంతో వాహనాల రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రజల ఇబ్బందులను తొలగించిన ఎస్సై ఆంజనేయులు మరియు పోలీస్ సిబ్బందిపై వాహనదారులు, స్థానికులు ప్రశంసల వర్షం కురిపించారు.

# చింతల్‌మెట్‌లో భవన నిర్మాణ కార్మికుల అవగాహన సదస్సు



ఇది కద నిజం, రాజేంద్రనగర్: భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చింతల్ మెట్ లేబర్ అడ్డాలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు యొక్క విలువను తెలియజేయడానికి లేబర్ కార్డు నుంచి ఎలా లబ్ధి పొందాలని కార్మికులకు అవగాహన కార్యక్రమం ఈరోజు ఉదయం చింతల్ మెట్ లేబర్ అడ్డాలో జరిగింది ఈ సమావేశం ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండల ఆధ్వర్యంలో మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం సయ్యద్ కాజా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బి. వల్య అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మరియు శ్యాం కుమార్ జూనియర్ అసిస్టెంట్ శంషాబాద్ వారు హాజరై భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ కార్మికుడు 110 చెల్లించి భవన నిర్మాణ సంక్షేమ మండలిలో నమోదు చేసుకోవాలని చెప్పారు నమోదు చేసుకున్న కార్మికులకు ఐదు సంవత్సరాల వరకు ఈ కార్డు కాలపరిమితి ఉంటుందని ఈ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా కింద పది లక్షల అందించడం జరుగుతుందని అలాగే సహజ మరణం కింద రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని వసతి సహాయ మరియు వివాహ కానుక కింద 30000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు కార్డు ఉన్న ప్రతి కార్మికుడు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మీసేవ ద్వారా రెన్యువల్ చేసుకోవాలని చెప్పడం జరిగింది లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లోకి డబ్బులు రావడం జరుగుతుంది కాబట్టి మధ్యవర్తులు ఎవరిని ఆశ్రయించవద్దని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం సయ్యద్ కాజా మరియు ఏఐటీయూసీ నాయకులు అలీ భాయ్ మరియు సిపిఐ చింతల్ మెట్ శాఖ కార్యదర్శి ఎండి సాబీర్ భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి

# ఘనంగా వీడ్కోలు

ఇది కద నిజం,పిట్లం, మే 7: కామారెడ్డి జిల్లా పిట్లం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ, సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు వెళ్తున్న సిబ్బందికి గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ స్టేషన్‌లో సమర్థవంతంగా సేవలు అందించిన హెడ్ కానిస్టేబుల్ సాయ గౌడ్, కానిస్టేబుళ్లు మహేందర్, సాయ గౌడ్, వెంక గౌడ్లను పిట్లం ఎస్సై ఆంజనేయులు సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ.. బదిలీపై వెళ్తున్న సిబ్బంది ఈ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. వారి అంకితభావానికి గుర్తుగా శాలువాలు కప్పి, పూలమాలలతో వారిని గౌరవించి, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని తమ సహోద్యోగులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## మధురవాడలో సీపీఐ ఆధ్వర్యంలో

# సీతారామరాజు 102వర్ధంతి




విశాఖపట్నం, మే 7(ఇది కద నిజం): గిరిజనుల్ని చైతన్యవంతం చేసి, బ్రిటిష్ పాలకుల్ని ఎదిరించి సాయుధ పోరాటం నడిపిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుదు మరుపిళ్ల పైడిరాజు తెలిపారు. అల్లూరి 102వ వర్ధంతి సందర్భంగా గురువారం సీపీఐ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి మధురవాడ గణేష్ నగర్‌లో ఉన్న అల్లూరి విగ్రహానికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పైడిరాజు మాట్లాడుతూ విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంకిలోని తన అమ్మమ్మ ఇంట జూలై 4, 1897న అల్లూరి జన్మించారని, మే 7, 1924 మే 7న ఉమ్మడి విశాఖ జిల్లా కొయ్యూరు మండలం మంపలో బ్రిటిష్ వాళ్లు ఆయన్ను కాల్చి చంపారని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తిగా అల్లూరి జరిపిన సాయుధ పోరాటం ఆ ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, అమాయక గిరిజనుల్ని బ్రిటిష్ వారు పెడుతున్న చిత్రహింసలు చూసి, గ్రామస్తులతో మమేకమై గిరిజన సంప్రదాయ విల్లంబులతోనే రెండేళ్ల పాటు బ్రిటిష్ వాళ్లను అల్లూరి గడగడ లాడించి ప్రాణాలర్పించిన యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో బి.కేశవయ్య, పీవీ అప్పారావు, బెల్లాపు పాపారావు, సతీష్, అల్లు శంకరరావు, అప్పలరాజు, మహేష్, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్

## శంబాల మేకర్స్‌తో సందీప్ కిషన్

### పోస్టర్‌తోనే హైప్ పెంచారు!

టాలీవుడ్ యువ నటుడు సందీప్ కిషన్, 'శంబాల' మేకర్స్‌తో చేతులు కలిపారు. 'శంబాల' చిత్ర దర్శకుడు యుగంధర్ మునితో ఆయన తన 33వ సినిమాను చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తాజాగా ఈ మూవీ బృందం ఓ పోస్టర్‌ను విడుదల చేస్తూ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ప్రస్తుతం ఈ సినిమాను ఎస్కే 33 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిస్తున్నారు. విడుదలైన పోస్టర్‌లో టైటిల్‌తో పాటు ఒక కత్తి కనిపించగా, చిన్న ఒడ్డుపై బుట్టలో పడుకున్న పాపను ఒక సింహం చూస్తున్న దృశ్యం ఆకట్టుకుంటోంది. ఈ విజువల్స్‌ను బట్టి చూస్తే ఇది పూర్తి స్థాయి అడ్వెంచర్ నేపథ్యంలో సాగే సినిమా అని స్పష్టమవుతోంది. 'శంబాల' తర్వాత కూడా యుగంధర్ ముని మరో విభిన్న కథతో ప్రేక్షకులను ఆకట్టుకోనున్నారని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రాన్ని 'శంబాల'ను నిర్మించిన షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం వరుస పరాజయాలతో ఇబ్బందుల్లో ఉన్న సందీప్ కిషన్‌కు ఈ సినిమా మంచి విజయాన్ని అందిస్తుందేమో చూడాలి.







## 'బ్లడీ రోమియో' వాయిదా

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. శ్రీకాంత్ ఓదెల, సుజీత్, సీబీ చక్రవర్తి ఇలా సాలిడ్ లైనప్ సెట్ చేసుకున్నాడు. ఈ లైనప్‌లో ఉన్న మోస్ట్ అవేటెడ్ క్రేజీ యాక్షన్ ఫిలిం 'బ్లడీ రోమియో' ఇప్పుడు వాయిదా పడేలా కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం నాని నటిస్తున్న మరో భారీ ప్రాజెక్ట్ 'ది పారడైజ్' షూటింగ్‌లో జరుగుతున్న డిలే అని తెలుస్తోంది.

శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని నటిస్తున్న 'ది పారడైజ్' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ముందుగా ఈ సినిమాను 2026 సమ్మర్‌లోనే విడుదల చేయాలనుకున్నప్పటికీ క్వాలిటీ విషయంలో రాజీ పడకూడదని మేకర్స్ దీనిని 2026 ఆగస్టు 21కి వాయిదా వేశారు. ప్రస్తుతం నాని తన పూర్తి కాల్ షీట్స్ ఈ సినిమాకే కేటాయించాల్సి రావడంతో సుజీత్ దర్శకత్వంలో రావాల్సిన 'బ్లడీ రోమియో' షూటింగ్ స్టార్ట్ అవడానికి మరింత ఆలస్యమైంది. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది ఆఖరిలో లేదా 2027లోనే 'బ్లడీ రోమియో' పట్టాలెక్కే అవకాశం ఉంది. మరోవైపు 'బ్లడీ రోమియో' ఆలస్యం కావడంతో దర్శకుడు సుజీత్ ఈ సినిమాను పక్కన పెట్టేసి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఓజి 2' స్క్రిప్ట్ పనులపై దృష్టి సారించారు. 'ఓజి' హిట్ కావడంతో సీక్వెల్ కథను మరింత పకడ్బందీగా పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం సుజీత్ ఈ స్క్రిప్ట్‌ను ఫైనలైజ్ చేసే పనిలో నిమగ్నమై ఉన్నాడని నాని డేట్స్ దొరికినపుడు బ్లడీ రోమియో చేసేలా ప్లాన్ చేసుకుంటున్నట్టు ఫిలిం నగర్ లో వినిపిస్తున్న టాక్.



## విజయ్ సరసన కృతిసనన్

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అయితే 'హాయ్ నాన్న' ఫేమ్ శౌర్యువ్ దర్శకత్వంలో విజయ్ ఒక మైథలాజికల్ బ్యాక్‌డ్రాప్ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. వైరా ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ నిర్మించనున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. అయితే, ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ హీరోయిన్..కృతీసనన్‌ను చిత్ర బృందం సంప్రదిస్తున్నట్లు ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో గట్టిగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ కాంబినేషన్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కృతీసనన్ గతంలో మహేశ్‌బాబు 'వన్ : నేనొక్కడినే', ప్రభాస్ 'ఆది పురుష్', నాగచైతన్య 'దోచెయ్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. కానీ ఒక్క మూవీ కూడా హిట్ అవ్వలేదు. ఒకవేళ ఈ ప్రాజెక్టు ఓకే అయితే, విజయ్ దేవరకొండ - కృతీసనన్ జోడీ వెండితెరపై ఒక ఫ్రెష్ ఫీల్‌ను తీసుకురావడం ఖాయం. కాగా ప్రస్తుతం విజయ్ 'రణబాలి', 'రౌడీ జనార్ధన' సినిమాల షూటింగ్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రాల షూటింగ్ ముగింపు దశకు చేరుకున్న తర్వాత శౌర్యువ్ దర్శకత్వంలో రాబోయే మైథలాజికల్ సినిమాను విజయ్ ఆరంభించే అవకాశం ఉంది

## పెద్ది ఫైనల్ ఎడిట్ లాక్‌డ్

### గుడ్ న్యూస్ చెప్పిన మూవీ యూనిట్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన 'పెద్ది' చిత్రానికి సంబంధించిన పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. విడుదలకు సమయం దగ్గర పడుతుండడంతో పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా ముగిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫైనల్ ఎడిట్ లాక్ అయినట్లు మూవీ యూనిట్ అధికారికంగా వెల్లడించింది. అలాగే జూన్ 4న గ్రాండ్‌గా విడుదల చేయనున్న ఈ సినిమాకు ముందు రోజు అంటే జూన్ 3న పెద్ద ఎత్తున ప్రీమియర్స్ నిర్వహించనున్నట్లు కూడా ప్రకటించారు. ఈ అప్డేట్స్‌తో మూవీ యూనిట్ ఫుల్ జోష్‌లో ఉండగా, మెగా అభిమానులు కూడా భారీ స్థాయిలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించగా, బుచ్చిబాబు సనా దర్శకత్వం వహించారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రంలో శివరాజ్ కుమార్, దివ్యాంధు, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు.






## ఇట్స్ అఫీషియల్

### సమంత సినిమా వాయిదా

సమంత హీరోయిన్‌గా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'. నందిని రెడ్డి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాని, సమంత స్వయంగా తన 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్ మీద నిర్మిస్తోంది. అయితే, ఈ సినిమా ముందుగా ప్రకటించిన ప్రకారంగా మే 15వ తేదీన రావాల్సి ఉంది. కానీ మే 6వ తేదీ వచ్చినా ఇంకా ప్రమోషన్స్ మొదలుకాలేదు. అయితే, ఈ సినిమా రిలీజ్ కాకపోవచ్చు అని అంచనాలు ముందు నుంచి ఉన్నాయి. డిస్ట్రిబ్యూటర్లు జూన్ 4వ తేదీన రిలీజ్ చేయమని కోరినట్లు ఆమధ్య వార్తలు రాగా, ఆ వార్తలు వచ్చిన రెండు మూడు రోజుల్లోనే.. అదే జూన్ 4వ తేదీన 'పెద్ది' రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో ఈ సినిమా ఎప్పుడు వస్తుందో అనే అనుమానాలను నివృత్తి చేస్తూ, సినిమాని జూన్ 19వ తేదీ రిలీజ్ చేస్తున్నట్లు టీం ప్రకటించింది. ఐపీఎల్ సీజన్లో క్లాష్ ఉండకూడదు అనే ఉద్దేశంతోనే వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ తెరవెనుక ఈ సినిమాకి సెన్సార్ అడ్డంకులు కూడా ఏర్పడినట్లుగా తెలుస్తోంది. సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలంటే టైటిల్ మార్చమని కూడా కోరినట్లుగా వార్తలు వస్తున్నాయి. దానికి తోడు మే 15 నుంచి 30 వరకు ఐపీఎల్ క్లైమాక్స్ మ్యాచులు జరుగుతూ ఉంటాయి. ఈ క్రమంలోనే యువత అంతా మ్యాచుల వైపు ఆకర్షితులవుతారు. ఈ క్రమంలోనే ఐపీఎల్ వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకూడదని టీం ఈ నిర్ణయం తీసుకుని ఉండి ఉండవచ్చు.

## జాన్వీ పెళ్లి వార్తలపై

### బోనీ కపూర్ సీరియస్

బాలీవుడ్ స్టార్ కిడ్ జాన్వీ కపూర్, ఆమె ప్రియుడు శిఖర్ పహారియాల పెళ్లి గురించి గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. వీరు తిరుపతిలోనో లేదా గుజరాత్‌లోని జామ్‌నగర్‌లోనో రహస్యంగా పెళ్లి చేసుకోబోతున్నారంటూ ప్రచారం జరిగింది. అయితే, ఈ పుకార్లన్నింటికీ తాజాగా ఆమె తండ్రి, నిర్మాత బోనీ కపూర్ ఫుల్ స్టాప్ పెట్టారు. 'అందులో అస్సలు నిజం లేదు' అని ఆయన కుండబద్దలు కొట్టారు.. 'ప్రస్తుతం జాన్వీ తన కెరీర్ మీద చాలా సీరియస్‌గా ఉంది, ఇప్పుడప్పుడే పెళ్లి చేసుకునే ఆలోచన ఆమెకు లేదు' అని బోనీ కపూర్ స్పష్టం చేశారు. నిజానికి జాన్వీ-శిఖర్ మధ్య ప్రేమ వ్యవహారం ఎప్పటి నుంచో నడుస్తోంది. ఒక ఇంటర్వ్యూలో జాన్వీ మాట్లాడుతూ, శిఖర్ తన పక్కన ఉంటే ఎంతో ధైర్యంగా ఉంటుందని, కష్టాల్లో అతను తనకు అండగా నిలుస్తున్నాడని ఎమోషనల్ కూడా అయ్యింది. కపూర్ ఫ్యామిలీలో ఏ చిన్న పండగ జరిగినా శిఖర్ అక్కడ వాలిపోతుంటారు. కానీ బోనీ కపూర్ చెప్పనట్లుగానే.. ప్రస్తుతానికి జాన్వీ దృష్టి అంతా తన సినిమాలపైనే ఉంది. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి ఆమెకు భారీ ఆఫర్లు వస్తున్నాయి. అందుకే వ్యక్తిగత జీవితం కంటే వృత్తిపరమైన విజయాలకే ఆమె ఇప్పుడు ప్రాధాన్యత ఇస్తోంది.

